APTEL/26/A4813



# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :37 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజీలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 16 - ఆగష్టు - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు అందించిన మంత్రి లోకేశ్


2లో

- విజయవాడలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి
- ప్రభుత్వ శాఖల ప్రగతిని వివరిస్తూ సాగిన శకటాల ప్రదర్శన
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు


2లో

## ఏడాదిలో 87 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు, రూ.3,095 కోట్ల వ్యయం

- 'స్త్రీ శక్తి'కి ఏడాది పూర్తి.. ఏపీలో రోజూ 24 లక్షల మంది మహిళల ఉచిత ప్రయాణం
- ఏడాది పూర్తి చేసుకున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం
- ప్రతిరోజూ సగటున 24 లక్షల మంది మహిళలు వినియోగం
- మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్ ప్రయాణ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని ప్రభుత్వం వెల్లడించింది. పథకం తొలి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు

# 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దాం

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ: సీఎం చంద్రబాబు

- 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ
- వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభావంతులైన పోలీసులకు పతకాల ప్రదానం



అమరావతి: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మిగతా 2 లో

# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

## గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి

- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు



హైదరాబాద్: గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య మిగతా 2 లో

## ఎర్రకోట నుంచి ప్రధాని వరాల జల్లు.. యువత, టెక్నాలజీ, క్రీడలే లక్ష్యంగా కీలక ప్రకటనలు

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని కీలక ప్రకటనలు
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని హామీ
- 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం లక్ష్యం, క్రీడా ప్రతిభ అన్వేషణకు కొత్త పథకం
- దేశవ్యాప్తంగా కోటి మంది యువతకు ఏఐలో నైపుణ్య శిక్షణ



## బ్రిటీష్ కాలం నాటి కుట్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది: కవిత


2లో

- చరిత్రను అర్థం చేసుకున్నవారే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరన్న కవిత
- బ్రిటీష్ వారి విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రమైందని వ్యాఖ్య
- ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని మండిపాటు



## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది బండి సంజయ్

2లో

- నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందన్న బండి సంజయ్
- ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్న
- ప్రభుత్వం వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ

# వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

## కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్

- ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య
- వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ



అమరావతి: బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని



## తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉంది.. భక్తులు పరిస్థితిని గమనించి రావాలి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

2లో

- భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్న టీటీడీ చైర్మన్
- వారాంతపు సెలవులతో తిరుమలకు పోటెత్తిన భక్తులు

## ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!

- అవినీతిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- రూ.5 లక్షల ఇంటికి 500 నిబంధనలంటూ మండిపాటు
- భారీ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- రాజగోపాల్ మాటలతో ఏకీభవిస్తున్నానన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు మిగతా 2 లో

## జెన్-జీ శక్తితోనే మార్పు.. అవినీతి, కులాలపై పోరాటమే నిజమైన స్వేచ్ఛ



- తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో విజయ్
- చెన్నైలోని చారిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- అవినీతిని అంతమొందించడం రెండో స్వాతంత్ర్య పోరాటం లాంటిదేనన్న విజయ్
- స్వాతంత్ర్య సమరయోధుల పించనును రూ. 23 వేలకు పెంచుతున్నట్లు ప్రకటన

# స్వచ్ఛ ఘంటసాలగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ప్రారంభం

## మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : ఘంటసాల గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. ఘంటసాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంపద సృష్టికేంద్ర సమీపంలో వ్యర్ధాలు పడవేయకుండా స్వచ్ఛతకు ఆనవాళ్లుగా నిలిపేందుకు ప్రత్యేకంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. లోపలి భాగంలో రబ్బిస్ వేసి మొక్కలు పెంచేందుకు అనువుగా తీర్చిదిద్దారు. ఈ ఫెన్సింగ్ ను శనివారం ఎంపీపీ వేమూరి రజిని కుమారి, ఎంపీడీవో సుబ్బారావు, శ్రీకాకుళం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్ లు ప్రారంభించి మొక్కలు నాటడం జరిగింది. ఎంపీపీ రజనీకుమారి మాట్లాడుతూ ఘంటసాల గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్లి మాట్లాడుతూ గతంలో ఈ రహదారి వెంబడి ప్రాంతాలను పడదేసేవారని, పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వడం శుభపరిణామం అన్నారు. ఎంపీడీవో సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి టి.జయలక్ష్మి, పిఏసిఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు, వైసీపీ నాయకులు వేమూరి ప్రవీణ్, గొర్రెపాటి సురేష్, మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు, వెలుగు ఉపాధి, హామీ పథకం సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన చైర్‌పర్సన్ ఉప్పాల హారిక




కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఉదయం 8:00 గంటలకు కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే జడ్పీ సిబ్బందిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ వేడుకలో జడ్పీ అధికారులు, సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షమశాఖ జిల్లా అధికారి షేక్ షహీద్ బాబుకి ఉత్తమ అవార్డు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : భారత స్వాతంత్ర 80వ దినోత్సవ నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగిన వేడుకల్లో క్షేత్ర స్థాయిలో సర్వతో ముఖాభివృద్ధికి అలుపులేని రీతిలోకృషి చేయడంతో పాటు జిల్లాలో ఆ శాఖ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రతిభ కనబర్చిన, షేక్ షహీద్ బాబుకి ఉత్తమ అవార్డు దక్కింది. ఈ ఉత్తమ అవార్డును, రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ చేతుల మీదగా శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లారెవిన్యూ అధికారి శివారెడ్డి, ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు ఇతర ఉన్నతాధికారులు పాల్గన్నారు.

# గిరిజన సంక్షమశాఖ ఉమ్మడి జిల్లా అధికారి ముదిగుండ ఫణి ధూర్జటికి ఉత్తమ అవార్డు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: భారత స్వాతంత్ర 80వ దినోత్సవ నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం లో జరిగిన వేడుకల్లో క్షేత్ర స్థాయిలో సర్వతో ముఖాభివృద్ధికి అలుపులేని రీతిలోకృషి చేయడంతో పాటు జిల్లాలో ఆ శాఖ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రతిభ కనబర్చిన, ఫణి ధూర్జటికీ ఉత్తమ అవార్డు దక్కింది. ఈ ఉత్తమ అవార్డును, రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ చేతుల మీదగా శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లారెవిన్యూ అధికారి శివారెడ్డి, ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు ఇతర ఉన్నతాధికారులు పాల్గన్నారు.

# కొడాలి జిల్లా పరిషత్ హై స్కూల్లో 80వ స్వాతంత్ర వేడుకలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : మండల పరిధిలోని కొడాలి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 80 స్వాతంత్ర వేడుకలను ప్రధానోపాధ్యాయులు పోతన లక్ష్మీశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెదేపా మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు హాజరై మువ్వన్నెల జెండా ఎగరవేశారు. గత సంవత్సరం పదిలో మొదటి, ద్వితీయ, తృతీయ, స్థానాలకు మగతందించినట్లే ఈ సంవత్సరం కూడా అందించారు... 1981- 82 బ్యాచ్ రూ 10 వేలు మొదటి బహుమతిని, తుమ్మల చౌదరి బాబు 5 వేలు రెండవ బహుమతిని, కంఠమనేని ఆదిశేషు రూ 3 వేలు మూడో బహుమతికి అందించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, పూర్వ విద్యార్థులు బసవేశ్వర రావు, కోటా స్వరూపరాణి, శేషు, మాజీ సర్పంచ్ చలపాటి రాణి, విద్య కుటుంబం పాల్గొన్నారు...

# జిల్లా పౌర సరఫరాల శాఖ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు







మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: భారత స్వాతంత్ర 80వ దినోత్సవ నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగిన వేడుకల్లో క్షేత్ర స్థాయిలో సర్వతో ముఖాభివృద్ధికి అలుపులేని రీతిలోకృషి చేయడంతో పాటు జిల్లాలో ఆ శాఖ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రతిభ కనబర్చిన, వీ.నాగ నందిత, బి.వరహాల స్వామి, టీ.నాగ రమ్యకృష్ణకీ ఉత్తమ అవార్డు దక్కింది. ఈ ఉత్తమ అవార్డును, రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ చేతుల మీదగా శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి శివారెడ్డి, ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు, డీ ఎస్ ఓ, టీ. శివ రామ ప్రసాద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గన్నారు.

# కామ్రేడ్ శ్రీనివాసరావు హఠాన్మరణం



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : మండల పరిధిలోని ఘంటసాలపాలెం గ్రామానికి చెందిన కామ్రేడ్ కొప్పుల శ్రీనివాసరావు (56) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు సమాచారం తెలుసుకున్న సీపీఎం జిల్లా, డివిజన్, మండల నాయకులు రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా, బలే రమేష్, గొరుముచ్చు వెంకటేశ్వరరావు, గొరుముచ్చు శ్రీనివాసరావులు ఘంటసాలపాలెంలో ఇంటి వద్ద ఉన్న మృతుడు శ్రీనివాసరావు భౌతికకాయాన్ని శనివారం సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. మృతుడు కొప్పుల శ్రీనివాసరావు గతంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శిగా, మిలిటెండ్గా పనిచేసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేశారని వాకా రామచంద్రరావు తెలిపారు. ఆకస్మికంగా మృతి చెందిన శ్రీనివాసరావుకు విప్లవ జోహార్లు అర్పించి కుటుంబ సభ్యులకు పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడు శ్రీనివాసరావుకు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ సీఈఓ డాక్టర్ జె. అరుణకు 'ఉత్తమ అధికారి' పురస్కారం!

మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : కృష్ణా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, స్థానిక సంస్థల బలోపేతానికి అంకితభావంతో సేవలందిస్తున్న కృష్ణా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జె. అరుణ కి ఘనమైన గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమెను జిల్లా స్థాయి 'ఉత్తమ అధికారి' పురస్కారానికి ప్రభుత్వం ఎంపిక చేసింది.



**గ్రామీణాభివృద్ధిలో చెరిపేయలేని ముద్ర:**

కృష్ణా జిల్లా పరిషత్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి డాక్టర్ జె. అరుణ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల పురోభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. జిల్లా పరిషత్ నిధుల సద్వినియోగం, గ్రామీణ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుపరచడం మరియు పరిషత్ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ఆమె ప్రత్యేక శ్రద్ధ వహించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి పారదర్శకంగా తీసుకెళ్లడంలో మరియు పరిపాలనను ప్రజలకు మరింత చేరవ చేయడంలో ఆమె చూపిన చొరవ ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందుకుంది.

**మంత్రి, ఇన్‌చార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం:**

ఆమె కనబరిచిన అద్భుతమైన పరిపాలనా దక్షతకు, నిస్వార్థ సేవలకు గుర్తింపుగా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికపై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మరియు కృష్ణా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మల్లారపు నవీన్ ఎస్పీవీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా డాక్టర్ జె. అరుణ కి ఈ 'ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని' అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులు, మరియు ప్రజాప్రతినిధులు ఆమెకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పురస్కారం భవిష్యత్తులో జిల్లా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మరియు ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా సేవలు అందించడానికి తనకు ఎంతో స్ఫూర్తినిస్తుందని సీఈఓ డాక్టర్ జె. అరుణ గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# దివిసీమకు అదనంగా సాగునీటి విడుదలకు హామీ

## రైతుల సాగునీటి సమస్యను మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లిన విక్కుర్తి శ్రీనివాసరావు

అవనిగడ్డ ఆగస్టు 15 శ్రీ వార్త: దివిసీమ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా సాగునీరు విడుదల చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి దివిసీమ రైతుల సాగునీటి సమస్యను తీసుకెళ్లారు. విక్కుర్తి శ్రీనివాసరావు విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ సీఈ రాంబాబుతో సమస్యపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై సీఈ, ఎస్ఈలు ప్రత్యేకంగా పర్యవేక్షించి, సాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అనంతరం విక్కుర్తి శ్రీనివాసరావు సీఈ, ఎస్ఈ, ఈఈలతో ఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా దాదాపు 20 నిమిషాల పాటు మాట్లాడి దివిసీమకు అదనంగా సాగునీరు విడుదల చేయాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి రేపటి నుంచి దివిసీమకు అదనపు నీటిని విడుదల చేయడానికి హామీ ఇచ్చారు.

# మండలంలో పలువురికి సేవా పురస్కారాలు



అవనిగడ్డ ఆగస్టు 15 శ్రీ వార్త : స్వతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా మచిలీపట్నంలో నిర్వహించిన వేడుకలలో అవనిగడ్డ సిఐ యువకుమార్ ఉత్తమ సేవా పురస్కారం జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ సమక్షంలో అందుకున్నారు. జూనియర్ కళాశాల అధ్యాపకులు సింగం దిలీప్ కుమార్ అవనిగడ్డ మండల రెవెన్యూ అధికారి బి బాలాజీ లకు ఉత్తమ సేవా పురస్కారాలు అందించగా అవనిగడ్డ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గరికిపాటి హరిబాబుకు ఉత్తమ సేవా పరిష్కారం అందజేశారు. వీరితోపాటు మరికొంతమంది ఉత్తమ సేవలను గుర్తించి పురస్కారాలను అందజేశారు,

# గుడివాడ డివిజనల్ అధికారి బాల సుబ్రమణ్యానికి ఉత్తమ అవార్డు

కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్ : పరిపాలనలో ప్రజాపక్షపాత నిర్ణయాలు తీసుకుంటూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కృష్ణా జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యంకి అరుదైన గౌరవం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఆయనను జిల్లా స్థాయి 'ఉత్తమ అధికారి' పురస్కారానికి ప్రభుత్వం ఎంపిక చేసింది. డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లోని ప్రజలు, రైతుల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, ప్రత్యేక గ్రీవెన్స్ దేనిర్వహించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడంలో ఆయన అంకితభావంతో పనిచేశారు. ఎన్నికల విధులు, శాంతిభద్రతల పరిరక్షణ మరియు విపత్తు నిర్వహణ సమయాల్లో ఆయన చూపిన పరిపాలనా దక్షత ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు లభించాయి.



మంత్రి, ఇన్‌చార్జ్ కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం:

ఆయన కనబరిచిన అద్భుతమైన సేవలకు మరియు అంకితభావానికి గుర్తింపుగా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికపై గౌరవనీయులైన రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మరియు జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ నవీన్ కుమార్ చేతుల మీదుగా ఆర్డీవో బాలసుబ్రమణ్యంకి ఈ 'ఉత్తమ ప్రశంసా పత్రాన్ని' అందజేసి ఘనంగా సత్కరించారు.

# ఉత్తమ ఆర్డీవోగా రేపల్లె డివిజనల్ అధికారి బి.శ్రీదేవికి జిల్లా స్థాయి పురస్కారం!

## రైతు సమస్యల పరిష్కారంలో ప్రత్యేక ముద్ర!

ఆంధ్రప్రదేశ్ శ్రీవార్త న్యూస్: పరిపాలనలో తనదైన ముద్ర వేస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తున్న రేపల్లె ఆర్డీవో బూసి శ్రీదేవికి తగిన గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమెను జిల్లా స్థాయి 'ఉత్తమ అధికారి' పురస్కారానికి ప్రభుత్వం ఎంపిక చేసింది .



రైతుల పాస్‌బుక్కుల సమస్యల పరిష్కారంలో అద్భుత కృషి:

రేపల్లె డివిజన్ పరిధిలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రైతుల భూమి పట్టాదారు పాస్‌బుక్కుల సమస్యలను, మ్యుటేషన్ వివాదాలను పరిష్కరించడంలో ఆర్డీవో శ్రీదేవి విశేష చొరవ చూపారు. రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ మరియు భూసమస్యల గ్రీవెన్స్‌లను వేగవంతం చేసి డివిజన్ వ్యాప్తంగా వేలాది మంది రైతులకు భూ హక్కులు కల్పించడంలో ఆమె అంకితభావంతో పనిచేశారు.

మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం:

ఆమె కనబరిచిన అద్భుతమైన పరిపాలనా దక్షతకు, రైతు పక్షపాత నిర్ణయాలకు గుర్తింపుగా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికపై గౌరవనీయులైన రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు జిల్లా కలెక్టర్ వినోద్ ఆమెకు ఈ 'ఉత్తమ అధికారి పురస్కారాన్ని' శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతు సంఘాల నేతలు, రెవెన్యూ సిబ్బంది, మరియు ప్రజాప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పురస్కారం భవిష్యత్తులో రైతులకు, ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా సేవలు అందించడానికి స్ఫూర్తినిస్తుందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రహదారులు భావనలు శాఖ ఈఈ ఎస్ లోకేశ్వరావుకి ఉత్తమ అవార్డు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : భారత స్వాతంత్ర 80వ దినోత్సవ నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగిన వేడుకల్లో క్షేత్ర స్థాయిలో సర్వతో ముఖాభివృద్ధికి అలుపులేని రీతిలోకృషి చేయడంతో పాటు జిల్లాలో ఆ శాఖ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రతిభ కనబర్చిన, ఎస్ లోకేశ్వరావుకి ఉత్తమ అవార్డు దక్కింది. ఈ ఉత్తమ అవార్డును, రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ చేతుల మీదగా శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లారెవిన్యూ అధికారి శివారెడ్డి, ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు ఇతర ఉన్నతాధికారులు పాల్గన్నారు.

# జిల్లా ప్రజ పరిషత్ ఉప కార్య నిర్వహణ అధికారి డాక్టర్ ఆనంద్ కూమార్ కీ ఉత్తమ అవార్డు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : భారత స్వాతంత్ర 80వ దినోత్సవ నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో జరిగిన వేడుకల్లో క్షేత్ర స్థాయిలో సర్వతో ముఖాభివృద్ధికి అలుపులేని రీతిలోకృషి చేయడంతో పాటు జిల్లాలో ఆ శాఖ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రతిభ కనబర్చిన, ఆనంద్ కూమార్ కి ఉత్తమ అవార్డు దక్కింది. ఈ ఉత్తమ అవార్డును, రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ చేతుల మీదగా శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లారెవిన్యూ అధికారి శివారెడ్డి, ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు ఇతర ఉన్నతాధికారులు పాల్గన్నారు.

## గుడిమెట్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### నగదు బహుమతులు అందజేసిన యలమంచిలి వెంకట సురేష్



నందిగామ, ఆగస్టు 15, శ్రీవార్త న్యూస్: చందర్లపాడు మండలం గుడిమెట్ల జడ్పీ హైస్కూల్ నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అతిథిగా పాల్గొన్న యలమంచిలి వెంకట సురేష్ 2025/26 పదవ తరగతిలో స్కూల్ నందు ఫస్ట్ ,సెకండ్ వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతి మరియు వారి తండ్రి కీ. శే యలమంచిలి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం జ్ఞాపికని ప్రధానం చేసారు, ఈ సందర్భంగా యలమంచిలి వెంకట సురేష్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకట సురేష్ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. జాతీయ జెండా కేవలం మూడు రంగుల కలయిక కాదని.. కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, దేశభక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో తొలిసారిగా రాయపూడిలోని పరేడ్ మైదానంలో ఘనంగా జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ జెండా ఆవిష్కరించారని, స్వర్ణాంధ్ర-2047 థీమ్?తో కూటమి ప్రభుత్వం వేడుకలు నిర్వహిస్తుందని తెలిపారు. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికీ చేర్చే గొప్ప కార్యక్రమమని, ప్రతి కుటుంబం జాతీయ జెండాను ఎగురవేసి దేశం పట్ల తమ గౌరవాన్ని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. దేశ సమైక్యతను కాపాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ.. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కోడూరు ప్రధాన సెంటర్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కోడూరు శ్రీ వార్త న్యూస్: కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలం ప్రధాన సెంటర్లో నేడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాగితాల సుదర్శన్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కోడూరు ప్రధాన సెంటర్లో జండా ఎగరవేసి త్యాగమూర్తులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట కేశవ పెరుమాళ్ ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

## ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డు గ్రహీత ఈ వి రమణబాబు



అమరావతి, ఆగస్టు 15, శ్రీవార్త న్యూస్: 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గిద్దలూరు కమిషనర్ రమణ బాబుకు ఉత్తమ కమిషనర్ గా ప్రశంస పత్రం అందుకున్నారు. గతంలో నందిగామ, నేడు గిద్దలూరు మున్సిపాలిటీకి అభివృద్ధిలో రమణ బాబు కృషి ఉందని స్థానికులు అశ్వసిస్తుంటారు. ప్రాంతం ఏదైనా, ప్రదేశం ఏదైనా, జిల్లా ఏదైనా అవార్డులను కొల్లగొట్టడమే మరొకసారి వరించిన ఉత్తమ సేవా పురస్కారం అవార్డు గ్రహీత ఈ.వి.రమణ బాబుకి మన గిద్దలూరు పుర ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారుఆయన పనితనం అభినందనీయం ఆయన ఆలోచన ఆదర్శప్రాయం ఆయన నిర్ణయం అంకిత భావం అంతటి ప్రతిభావంతుడు మన కమిషనర్ రమణ బాబు మీ కఠిన శ్రమకు తగిన ప్రతిఫలం మీ అంకిత భావం అందరికీ స్ఫూర్తిదాయకం ఈ పురస్కారం మీ ప్రతిభకు సరికొత్త అలంకరణ మీ విజయం మా అందరికీ గర్వకారణం భవిష్యత్తులో మీరు మరిన్ని శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకుంటూ 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగాఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డు గ్రహీత ఈ వి. రమణ బాబుకి పలువురు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## లోక్ భవన్‌లో గవర్నర్ 'ఎట్ హోం'.. సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో 'ఎట్ హోం'

గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో తేనీటి విందు

ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు

పాల్గొన్న మంత్రులు, న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు

గవర్నర్, ముఖ్యమంత్రి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు



అమరావతి: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులను గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గవర్నర్, ముఖ్యమంత్రి ఇరువురూ ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గవర్నర్ దంపతులు ఆహ్వానితులకు తేనీటి విందు ఇచ్చారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సైనిక అధికారులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖుల రాకతో లోక్ భవన్ ప్రాంగణం పండుగ వాతావరణంలో సందడిగా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. అనారోగ్యం కారణంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కాకినాడలో ఇవాళ స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ లో పాల్గొన్న అనంతరం పవన్ తీవ్ర జ్వరంతో బాధపడుతుండడంతో, ఆయన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొనడంలేదని జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. రాజమండ్రిలో వైద్య పరీక్షల అనంతరం పవన్ కల్యాణ్ హైదరాబాద్ వెళ్లిపోయారు.




# దివిసీమలో రెపరెపలాడిన తివర్ణ పతాకం

గాంధీ క్షేత్రంలో ఘనంగా స్వాతంత్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

వంతెన సెంటరులో జాతీయ జెండా ఎగురవేసిన మండలి వెంకట్రామ్

జాతీయ నాయకుల విగ్రహాలకు నాయకుల నివాళి

దేశభక్తి గీతాలు ఆలపించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



అవనిగడ్డ ఆగస్టు 15 శ్రీ వార్త: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి జాతీయ జెండా ఎగురవేశారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వంతెన సెంటరులో జాతీయ జెండా ఎగురవేశారు. స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీ క్షేత్రంలో జాతీయ నాయకుల విగ్రహాలకు జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థినుల వసతి గృహం విద్యార్థినులు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమంది స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాలతో లభించిన స్వరాజ్యాన్ని సురాజ్యంగా మార్చడమే భావితరాల కర్తవ్యం అన్నారు. పేదరికం అసమానతలు తారతమ్యాలు తొలగి పోవాలంటే ప్రజాస్వామ్యం ధనస్వామ్యం కాకుండా నిరోధించాలన్నారు. సామాన్యులు చట్టసభలకు వెళ్ళినప్పుడే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యం అన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య అతి సామాన్య జీవితం గడిపారని అలాంటి ఎందరో మహనీయుల త్యాగఫలంగా లభించిన స్వాతంత్ర దేశంలో స్వేచ్ఛ వాయువులు పిలుచుకుంటున్న ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొని, ధనస్వామ్యానికి చరమగీతం పాడి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఎంతోమంది ప్రాణాల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం

ఎంతో మంది ప్రాణాల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవం.

ఎంతోమంది ప్రాణాల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవ మని తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. అవనిగడ్డ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు విక్కుర్తి రాంబాబు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాత్మా గాంధీజీ చిత్రపటానికి విక్కుర్తి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావులు పూలమాలలతో నివాళి ఘటించారు. అనంతరం జాతీయ జెండాను విక్కుర్తిఆవిష్కరించారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, ఎంతోమంది త్యాగధనుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవమన్నారు. మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరు ఎల్లవేళలాస్మరించుకుంటూ, వారి ఆశయ సాధనంగా నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య కృష్ణాజిల్లా వాసి కావడం జిల్లా వాసులకు గర్వకారణం అన్నారు. పింగళి వెంకయ్య విగ్రహాలను నెలకొల్పి, నిరంతరం ఆయన సేవలను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. కోర్టు సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి యుగంధర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జండా ఆవిష్కరించగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో ఆయా ప్రధానోపాధ్యాయులు డి.ఎస్.పి కార్యాలయంలో డిఎస్పి సిఐ కార్యాలయంలో సిఐ ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో ఎండిఓ ఆఫీసులో ఇంచార్జ్ ఎండిఓ జాతీయ పతాకాలను ఆవిష్కరించగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయ ప్రతినిధులు జండా ఆవిష్కరించగా మొత్తం మీద దివిసీమలో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది, ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని నివాళు లర్పించారు,



## నాగాయలంక గ్రామములో-భారతదేశ స్వతంత్ర దినోత్సవ, 80వ వేడుకలు

కిష్ణాజిల్లా,నాగాయలంకక్రిష్ణానదిపుష్కర్ఘాట్,వద్ద112అడుగుల,రెపరెపలాడిన,జాతీయజెండా




నాగాయలంక ఆగస్టు/15 శ్రీ వార్త నాగాయలంకమం,లం నాగాయలంక గ్రామంలోని కృష్ణా నది పుష్కర ఘాట్ సమీపంలోఈరోజుజాతీయజెండాదినోత్సవంసందర్భంగా 112 అడుగుల,భారీజాతీయ జెండాఏర్పాటుగర్వకారణమని,ప్రజాస్వామ్యంలోసామాన్యుడి పాత్ర ఎంతఅనేది ఆలోచించుకోవాలి అని 112 అడుగులనూతనజాతీయపతాకాన్ని ఆవిష్కరించడం గర్వకారణమనిఅవనిగడ్డ శాసనసభ్యులు, మండలి బుద్ధప్రసాద్,పిలుపునిచ్చినారు.నాగాయలంక మండలం పరిధిలోనిపర్రచివరగ్రామానికి చెందినయర్రపాత్రుని.సూర్య నాయుడుఆర్థికసహకారముతో,నాగాయలంకమండలంలోని,పుష్కర్ఘట్ సమీపంలో క్రిష్ణానదిఒడ్డునఅతిపెద్దజాతీయ జెండా 112 అడుగుల జెండా దిమ్మను ఏర్పాటు చేయడం,గర్వకారణంఅనితెలియజేసినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశంపార్టీఅవనిగడ్డనియోజక,వర్గఇన్చార్జి,విక్కుర్తి.శ్రీనివాసరావు , అవనిగడ్డ నియోజకవర్గ,తెలుగుదేశం పార్టీపరిశీలకులుకనపర్తి.శ్రీనివాసరావు తో కలిసి జాతీయ జెండాపతాకాన్నిఅవనిగడ్డనియోజకవర్గ,మీూూమండలి.బుద్ధప్రసాద్అ విష్కరించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలలోదేశభక్తిఇనుమడించేలా 112 అడుగుల నూతన జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేసిన యువకుడు,దాత సూర్య నాయుడును అభినందించినారు.జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య స్వగ్రామం చల్లపల్లి మండలం చల్లపల్లి కాగా జెండావీరునిగా,గాంధీచేగుర్తింపుపొందినతోట.నరసయ్య నాయుడు స్వగ్రామం పాగోలుగ్రామంఅనివీరుఇద్దరికీ, జన్మించినఅవనిగడ్డ నియోజకవర్గమని, ఇంతపెద్దజాతీయజెండాఏర్పాటుచేయడం,శుభదాయకమనికొని యాడినారు. నాగాయలంక,గ్రామానికి, చెందినఆర్యవైశ్య ప్రముఖులు,కొల్లూరి.నాగేశ్వరరావు,స్వతంత్ర సమరయోధుడు ఉప్పుసత్యాగ్రహం,శాసనఉల్లంఘన,ఉద్యమాలలోపాల్గొని జైలు శిక్షఅనుభవించినారు అనితెలిపినారు. అనంతరం మరొక ప్రత్యేక అతినిధి విక్కుర్తి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 80వ స్వతంత్ర దినోత్సవవేడుకల,పురస్కరించుకొనిఏర్పాటుచేసిన అతిపెద్దజాతీయజెండా, దేశభక్తికి, స్ఫూర్తిదాయకమని పవిత్ర కృష్ణా నది పుష్కర్ ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన వివిధ పాఠశాలలవిద్యార్థినీవిద్యార్థులు దేశభక్తిగేయాలకు,విభిన్న,సంస్కృతులలో ప్రదర్శించినగేయనృత్య, రూపకాలకువిద్యార్థిని విద్యార్థులుచేసినటువంటి,డప్పు విన్యాసాలకు, ఎంతో మంత్రముగ్ధులైనారు స్వతంత్ర దినోత్సవవేడుకలు జరుపుకోవాలని దేశభక్తిని సంస్కృతి,సంప్రదాయాలను, పాటించడంఎంతోగర్వకారణమని, ఆనందదాయకమని ప్రసంగించినారు. మరొక ముఖ్య అతినిధి అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగాయలంక గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున సంస్కృతి సంప్రదాయాల మధ్య జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేయడం ఎంతో ఉత్సాహం,నింపినదని,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో, దివి సీమలో సంస్కృతి సంప్రదాయాల మధ్య ఆగస్టు 15 జాతీయ జెండా వందనం ఎంతో గర్వకారణం అని కొనియాడినారు వివిధ కళాశాలల నుండి



ప్రదర్శనకు విచ్చేసిన గురువులకు పాఠశాలవిద్యార్థిని,విద్యార్థులకు, కార్యక్రమానికి విచ్చేసినటువంటికూటమినాయకులకు,అధికారులకు పోలీస్ శాఖ వారికి మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపినారు.

# డా. ఎం. ఇమ్రాన్ అలీ ఖాన్‌కు ఉత్తమ సేవా పురస్కారం



పుట్టపర్తి, ఆగస్టు 15, శ్రీ వార్త న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పండుగను గౌరవప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల దేశభక్తి ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎస్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు అత్యంత క్రమశిక్షణతో, విజయవంతంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, సామాజిక సేవలో విశేష కృషి చేసిన ప్రముఖులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఘనంగా సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్పిఎస్) రాష్ట్ర కార్యదర్శి డా. ఎం. ఇమ్రాన్ అలీ ఖాన్‌కు "ఉత్తమ సేవా పురస్కారం" ప్రదానం చేయడం విశేషంగా నిలిచింది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని స్వీకరించిన డా. ఇమ్రాన్ అలీ ఖాన్‌కు సభికులు ఘనంగా అభినందనలు తెలిపారు. సమాజంలో పరమత సహనం, సోదరభావం, అన్యమత పరస్పర గౌరవం, మతాల మధ్య ఐక్యత, సామరస్య వాతావరణాన్ని పెంపొందించేందుకు ఆయన ఎన్నో సంవత్సరాలుగా చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు. మైనారిటీ హక్కుల పరిరక్షణతో పాటు అన్ని వర్గాల ప్రజల మధ్య సామాజిక సామరస్యాన్ని నెలకొల్పే దిశగా ఆయన చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, శాంతి సందేశాలు విశేష గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం డా. ఎం. ఇమ్రాన్ అలీ ఖాన్ మాట్లాడుతూ, ఈ పురస్కారం తన వ్యక్తిగత విజయంగా కాకుండా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితికి చెందిన ప్రతి నాయకుడు, కార్యకర్త, సభ్యుని కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంస్థ బలోపేతం అవుతూ ప్రస్తుతం 65 అసెంబ్లీ నియోజకవర్గాలలో కమిటీలను ఏర్పాటు చేసిందని, దాదాపు 45 వేల మంది సభ్యులతో ప్రజా సమస్యల పరిష్కారం, మైనారిటీల సంక్షేమం, సామాజిక న్యాయం, విద్యా ప్రోత్సాహం, యువత అభివృద్ధి, మానవ హక్కుల పరిరక్షణ వంటి అనేక రంగాలలో సేవలందిస్తోందని వివరించారు. మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, హక్కుల పరిరక్షణకు కృషి చేయడం, సామాజిక సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేయడం వంటి కార్యక్రమాలను సంస్థ నిరంతరం నిర్వహిస్తోందన్నారు. అదే సమయంలో కేవలం మైనారిటీల అభివృద్ధికే పరిమితం కాకుండా అన్ని మతాల ప్రజల మధ్య పరస్పర గౌరవం, ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. "మతాలను పక్కనపెట్టి మనమంతా భారతీయులమే" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటిచెబుతూ జాతీయ సమైక్యతను బలోపేతం చేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మతం, కులం, ప్రాంతం అనే భేదాలకు అతీతంగా ప్రతి భారతీయుడు దేశాభివృద్ధికి తనవంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవ, మానవతా విలువల పరిరక్షణ, జాతీయ సమైక్యత, పరమత సహనం, సామాజిక న్యాయం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనకు ప్రోత్సాహం అందించిన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి నాశ్యం మహమ్మద్ ఫరూక్‌కు, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ఫారూఖ్ షుబ్లీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలలో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ వారి సహకారంతోనే సంస్థ రాష్ట్రవ్యాప్తంగా విశ్వసనీయతను సంపాదించిందన్నారు. ఈ పురస్కారం సంస్థకు మరింత ప్రేరణనిస్తూ సమాజ సేవలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవ, జాతీయ సమైక్యత కోసం మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సమాజానికి విశిష్ట సేవలందించిన వ్యక్తులను ప్రభుత్వం సత్కరించడం ద్వారా సేవా భావాన్ని ప్రోత్సహించడమే కాకుండా యువతకు స్ఫూర్తినిచ్చే సందేశాన్ని అందించిందని పలువురు అభిప్రాయపడ్డారు. డా. ఎం. ఇమ్రాన్ అలీ ఖాన్‌కు లభించిన ఈ ఉత్తమ సేవా పురస్కారం శ్రీ సత్య సాయి జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సేవా రంగంలో పనిచేస్తున్న సంస్థలు, సేవాభావం కలిగిన కార్యకర్తలకు ఒక గొప్ప గుర్తింపుగా నిలిచిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గలివర్' చిత్ర ట్రైలర్ పాట పోస్టర్‌ను విడుదల చేసిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం ఆగస్టు 15 : ఎస్.బి.కే డ్రీమ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై భరత్ కుమార్ సిగిరెడ్డి నిర్మించి, కథానాయకుడిగా నటిస్తూ విజయ్ మల్లాడి దర్శకత్వంలో 'గలీవర్' ట్రావెల్ అండ్ లవ్ అనే క్యాప్షన్ తో రూపుదిద్దుకున్న చిత్ర ట్రైలర్, పాట మరియు పోస్టర్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం రాజమహేంద్రవరంలోని తమ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... స్థానిక వనరులను, యువ కళాకారులను ప్రోత్సహిస్తూ అందమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిన్న సినిమా పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. చిత్రంలో నటించిన కథానాయికలు శ్రీనిజ, మాధుర్య శరణ్య, కోమలి, నిఖిత, శ్వేతలతో పాటు సాంకేతిక నిపుణులు వినీత్ ఆర్య (డిఓపి), తరుణ్ రాణా ప్రతాప్ (సంగీతం) తదితర యువ బృందం పడిన శ్రమ సఫలీకృతం కావాలని కోరుతూ చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులకు వీడ్కోలు పలికిన మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం ఆగస్టు 15 : సంస్కృతి, వారసత్వ సంపద అయిన హస్తకళల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటుచేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించడం ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 6 ప్రధాన క్లస్టర్లను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం రాజమహేంద్రవరంలోని షెల్టాన్ హోటల్ వద్ద ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వారి సతీమణి అన్నా కొణిదెల దంపతులకు మంత్రి కందుల దుర్గేష్ ఘనంగా వీడ్కోలు పలికారు.

## తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పురందరేశ్వరి



రాజమహేంద్రవరం ఆగస్టు 15 : ఏ తల్లీ ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం అధునాతన "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" వాహనాలను ప్రవేశపెట్టిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.. శనివారం రాజమహేంద్రవరం గవర్నమెంట్ ఆస్పత్రి ప్రాంగణంలో తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను కొబ్బరికాయ కొట్టి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించడం మరియు మాతా, శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించడమే 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' సాధనలో ప్రభుత్వ మూల ఉద్దేశమని అన్నారు... ప్రసవానంతరం బాలింతలను సురక్షితంగా ఇంటికి చేర్చడంతో పాటు, ప్రసవానికి ముందు చెకప్‌లు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు, తీవ్ర రక్తహీనతతో ఐరన్/సుక్రోజ్ ఇంజెక్షన్లు అవసరమైన గర్భిణులను ఆస్పత్రికి తీసుకురావడానికి ఈ వాహనాలు ఉపయోగపడతాయని వివరించారు. ఇవి పూర్తిగా బ్రాండ్ న్యూ ఏసీ వాహనాలని, ప్రయాణికుల భద్రత కోసం 6 ఎయిర్ బ్యాగ్‌లు, జీపీఎస్ ట్రాకింగ్, అత్యవసర సమయాల్లో సహాయం కోసం ఎస్ ఓ ఎస్ బటన్, 102 కాల్ సెంటర్ సదుపాయాలతో రూపొందించబడ్డాయని తెలిపారు. గర్భిణులు మరియు బాలింతలు 102 సంఖ్యకు కాల్ చేసి ఉచితంగా ఈ సేవలను పొందవచ్చని పేర్కొన్నారు.. ఏఎన్ఎం లు, పిహెచ్ఎసి సిబ్బంది సమన్వయంతో గర్భిణులను ఆసుపత్రికి తీసుకువచ్చి, క్షేమంగా తిరిగి ఇంటికి చేరుస్తారని వెల్లడించారు. ఈ వాహనాలను ఇవాళ తూర్పుగోదావరి జిల్లాలో ప్రారంభించుకున్నామని.. సుదూర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇవి ఎక్కువగా ఉపయోగపడతాయని,వీటిని సద్వినియోగం చేసుకొని సరైన చికిత్సలు పొందాలని సూచించారు.. ఈ కార్యక్రమానికి అటు అధికారులు, రాజకీయ నాయకులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వాహనాలనే ఎప్పటికప్పుడు వాహనాల నిర్వహణ సక్రమంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు వందనం సమర్పించిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్,



బాపట్ల జిల్లా ఆగస్టు 15 : విలువలతో కూడిన విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసం పొందుతూ నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ ప్రజలకు రక్షణగా నిలవాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగష్టు 15, శనివారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ గారు పోలీస్ సాంప్రదాయ వందనాల నడుమ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి, అధికారులకు మరియు జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, చిన్నారులకు, పోలీస్ సిబ్బందికి మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో స్వాతంత్య సమర వీరుల త్యాగఫలమే ఈరోజు మనము అనుభవిస్తున్నమన్నాము. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుండి విముక్తి మాత్రమే కాదని, సమాజంలో ప్రజలందరూ స్వేచ్ఛగా, భయం లేకుండా, గౌరవంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమేనన్నారు. ఈ బాధ్యత ముందువరస రక్షకులుగా పోలీస్ శాఖపై ఉందన్నారు. ప్రతిరోజూ మనం ధరించే యూనిఫామ్ కేవలం అధికారాన్ని మాత్రమే కాక, బాధితులకు ఆసరా మరియు భరోసానిచ్చే బాధ్యతను కూడా ఇస్తాయన్నారు. ముఖ్యంగా బాపట్ల జిల్లా ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మహిళలు, చిన్నారుల భద్రత, నేరస్థుల గుర్తింపు, మాదకద్రవ్యాల నిరోధం, రహదారి భద్రత వంటి అనేక అంశాలలో పోలీస్ శాఖ చూపే పనితీరు ప్రజలలో చైతన్యాన్ని నింపడంలో ప్రత్యక్ష ప్రభావం చూపిస్తుందన్నారు. పోలీసులందరూ నిజాయితీ, క్రమశిక్షణ, అప్రమత్తత, నిష్పాక్షికత, మానవత్వం, కలిగి ఉండి, ప్రజల స్వేచ్ఛను, రక్షణను కాపాడేందుకు విలువలతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖ బలం, నిజాయితీగా, నిష్పాక్షికంగా పనిచేయడమే మన ధర్మం. మన దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మన బాపట్ల జిల్లా శాంతిభద్రతలు మరియు అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, ఏఆర్ డిఎస్పీ పి.కృష్ణంరాజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో బాధ్యత, స్ఫూర్తి పెరగాలి

స్వాతంత్ర్య ఫలాలను దేశ ప్రగతికి ఇంధనంగా మార్చాలి

మహనీయుల పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేళ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రతి గుండెలో దేశభక్తి ఉప్పొంగింది. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ పాల్గొని జాతీయ జెండాను ఎగుర వేశారు. మువ్వన్నెల జెండాకు వందనం చేశారు. తొలుత స్థానిక తూర్పు కార్యాలయం, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం, అంజుమన్ పాఠశాల, బీఆర్ స్టేడియం కాంప్లెక్స్, కల్ప అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగడిగుంట చాకలిబజారు, నల్లచెరువు మినీ లారీ స్టాండ్, ఇక్బాల్ మసీద్ కాంప్లెక్స్, బేరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాయాబజార్, పల్నాడు బస్టాండ్ ఆటోస్టాండ్, తారకరామనగర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకాని రోడ్డు, ముస్లిం కబరస్తాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్, పూల మార్కెట్, బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంజుమన్ షాదీఖానా వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలని సూచించారు. విద్య ద్వారా పొందే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను గౌరవించడం, వారి కష్టాలను అర్థం చేసుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతోపాటు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలన్నారు. చదువు మన భవిష్యత్తుకు బాట వేస్తే, దేశభక్తి మన వ్యక్తిత్వానికి బలం ఇస్తుందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో విద్య, వైద్య రంగాలతోపాటు పారిశ్రామిక అభివృద్ధి వేగవంతంగా సాధించామన్నారు. మహిళా సాధికారతకు ఉచిత బస్సు ప్రయాణం, 33 శాతం మహిళా రిజర్వేషన్ వంటి అంశాలు బలం చేకూర్చాయని చెప్పారు. తొలుత అంజుమన్ షాదీఖానాలో ఎమ్మెల్యే నసీర్ రక్తదానం చేశారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.





బాపట్ల జిల్లా ఆగస్టు 15 : భారతదేశం స్వాతంత్రం పొందుటలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు, పోరాటాలు చేశారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా శనివారం స్థానిక కలెక్టరేట్లో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి, వందేమాతర గీతం అనంతరం జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగురవేశారు. త్రివర్ణ పతాకానికి ఆయన సెల్యూట్ చేసిన తదుపరి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన ఇది ఒక కొత్తదనంతో ఒక పెళ్లి కూతుర్ని ముస్తాబు చేసినట్లుగా, బాపట్ల జిల్లాలో ప్రతి వీధిలో ఇంటిదగ్గర ఈ ముస్తాబు కనబడుతుందని ఆయన అన్నారు. ఇంత స్వేచ్ఛగల భారతదేశంలో పౌరుడిగా పుట్టడం ఎన్నో జన్మల పుణ్యంగా భావిస్తానని ఆయన అన్నారు. పర్యాటకంగా ఇతర దేశాలకు ఎటు వైపు వెళ్లిన అశాంతి,యుద్ధం,అభద్రత ఉందని ఆయన అన్నారు. భారతదేశంలో పర్యాటకం పెరిగిందని, ఏనాటికైనా ఎలాంటి ఇబ్బందులు వచ్చినా భద్రత గల దేశం భారతదేశం అని చెప్పడం ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ దేశంలో పని చేయడం భగవంతుడిచ్చిన వరంగా ఆయన భావిస్తున్నానని చెప్పారు. జిల్లాను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్లటలో తోడ్పాటుగా ఉన్న సిబ్బంది అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళుటలో అందరు ఉద్యోగుల భాగస్వామ్యం ఉందన్నారు. ఉద్యోగులందరూ సంతోషంగా ఉండి జిల్లాను అభివృద్ధిలో ఇంకా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మన కలల నుండి స్వాతంత్ర్యం కావాలన్నారు. మనం కన్న కలలను సాధించుటలో చిత్తశుద్ధితో, దేశభక్తిని చాటుతూ, దేశ సేవ చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ, భారత ప్రధాని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను తీసుకువచ్చినట్లు ఆమె చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాల చేరువుకు 21 సంవత్సరాలు మాత్రమే ఉందన్నారు. మనమందరం నిబద్ధతతో,అంకితభావంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. 100 శాతం లక్ష్యాలను చేరుకుంటామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న ఎక్కడికి వెళ్లినా లక్ష్యసాధనకు కృషి చేయాలి ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లవన్న మాట్లాడుతూ, స్వాతంత్యం ఎంతోమంది బలిదానాలు, త్యాగాల నడుమ స్వాతంత్రం పొందినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహావీరులకు ఆయన నివాళులు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడానికి అందరూ కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జునరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



బాపట్ల జిల్లా ఆగస్టు 15 : ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలు, వీరోచితమైన పోరాటాల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని ఏపి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం బాపట్లలో అంగరంగ వైభవంగా జరిగింది. స్వాతంత్ర్య వేడుకలు జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. సుందరంగా ముస్తాబు చేసిన పోలీస్ కవాతు మైదానంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. మువ్వెన్నెల జెండాలు చేతబూని చిన్నారుల కేరింతలు, ప్రేక్షకుల కరతాల ధ్వనులు అంబరాన్ని అంటాయి. స్వాతంత్ర వేడుకల్లో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసులు నిర్వహించిన కవాత్ ను ఆయన పరిశీలించారు. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో మంత్రి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ లు కలిసి ప్రాంగణంలో పర్యటించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన సమరయోధులకు సంబంధించిన వారసులను వేదికపైకి పిలిచి శాలువలు కప్పి మంత్రి ఘనంగా సత్కరించారు. యుద్ధంలో వీర మరణం పొందిన జస్వంత్ రెడ్డి తల్లిదండ్రులైన మరుబోలు శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరమ్మ, మృతి చెందిన యారం అంకయ్య భార్య యారం అన్నమ్మ ను సన్మానించారు. అలాగే జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య వారసురాలు ఎం రమాదేవి ని, వీరమరణం పొందిన వారి కుటుంబ సభ్యులు పురమ మంగమ్మ లను మంత్రి సత్కరించారు. జిల్లా ప్రగతిని చాటుతూ ఆయా శాఖల జిల్లా అధికారులు ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలతో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. విద్యార్థులు మదినిండా జాతీయ భావం నింపుకుని కేరింతలతో ఆ ప్రదర్శనలను మరింత ప్రోత్సహించారు. ప్రాంగణమంతా ప్రేక్షకులతో నిండిపోయింది. విపత్తుల సమయంలో అగ్ని ప్రమాదాలు, వరదలు వంటి విపత్కర సమయాలలో ప్రజలు తమ ప్రాణాలను ఎలా రక్షించుకోవాలంటూ అగ్నిమాపక శాఖ చేపట్టిన అవగాహన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీస్ జాగిలాల ప్రదర్శన, విపత్కర పరిస్థితులలోనూ నిర్వహించే దర్యాప్తులపై ఛేదించే విజయ విజయాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, అదనపుఎస్పీ ఎల్.సుధాకర్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పాల్గొన్నారు.

# మల్లన్న క్షేత్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన

ఆలయ ఈవో యం శ్రీనివాసరావు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు



శ్రీశైలం ఆగస్టు 15: దేవస్థానంలో 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, పలువురు శాఖాధిపతులు, విభాగాధిపతులు, సిబ్బంది, శివసేవకులు, ఎస్.పి.ఎఫ్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయభవన ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయసంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించ బడింది. తరువాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల , అనంతరం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, హోంగార్డు సిబ్బంది, పతాకవందనం చేశారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు జాతీయపతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది.తరువాత కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు జాతీయభావాలను జోడించి దేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. దేవస్థానం అభివృద్ధిలో ఉద్యోగులే ఎంతో కీలకపాత్రవహిస్తారన్నారు. అందుకే ఈ సంవత్సరం అంకితభావంతో విశిష్ట సేవలు అందిస్తున్న కొందరు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారంతో సత్కరించడం జరిగిందన్నారు. పురస్కారం పొందిన వారికి ప్రశంసా పత్రం, శేషవస్త్రం, ప్రసాదాలు అందజేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గత జనవరి 26వ తేదీన నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలలో దేవస్థానం ధర్మపథ శకటంతో దేవస్థానం శకటాన్ని ప్రదర్శించడం జరిగిందన్నారు. జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కూడా దేవస్థానం ధర్మప్రచారంతో పాటు శకటాన్ని ప్రదర్శించడం జరుగుతోందన్నారు. అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు. స్వాతంత్ర్యం సాధింపజేసిన మహనీయులను మనం స్మరించుకోవాలన్నారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు గత సంవత్సరకాలంలో దేవస్థానం సాధించిన ప్రగతిని కూడా నివేదిక రూపంలో వివరించారు. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు అధికమవుతోందని, భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాలు కల్పించాల్సి అవసరం ఉందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాల కల్పనకు దేవస్థానం తగు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు, క్షేత్రాన్ని అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. క్షేత్రాభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. సిబ్బంది అందరు కూడా క్షేత్రాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషించాలన్నారు. కాగా కార్యక్రమంలో భాగంగా పతావిష్కరణ తరువాత కుమారి లిక్షితశ్రీ, లిక్షితాశ్రీ నృత్య కళాశాల, నందికొట్కూరు మరియు వారి బృందంచే దేశభక్తి గేయాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమములో చివరగా పురస్కారానికి ఎంపికచేయబడిన దేవస్థానం ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారాన్ని అందజేశారు. మొత్తం 66 మంది ఉద్యోగులకు పురస్కారాలు అందజేయబడ్డాయి. పలువురు శాశ్వత, ఒప్పంద, పొరుగుసేవల సిబ్బంది ఈ పురస్కారాలు పొందినవారిలో ఉన్నారు.

# జాన్వీ - రష్మిక కాంబోలో ట్విస్ట్..
# 'రాకా'లో సీక్రెట్ ఏంటి?



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబోలో రాబోతోన్న పవర్ ఫుల్ పాన్ వరల్డ్ సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ 'రాకా'. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ప్రతీ చిన్న వార్త నెట్టింట క్షణాల్లో వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్, నేషనల్ క్రష్ రష్మిక మందన్నల పాత్రలకు సంబంధించిన ఆసక్తికర వివరాలు లీకై సోషల్ మీడియాలో విపరీతమైన క్యూరియాసిటీని పెంచేస్తున్నాయి. ఆ లేటెస్ట్ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

గిరిజన రాణిగా జాన్వీ కపూర్: ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో జాన్వీ కపూర్ ఒక పవర్‌ఫుల్ గిరిజన అమ్మాయి పాత్రలో కనిపించబోతుందట. ఇది కేవలం అతిథి పాత్ర కాకుండా, కథను మలుపు తిప్పే అత్యంత కీలకమైన రోల్ అని టాక్. ఇక ఇప్పటివరకు గ్లామరస్ పాత్రల్లోనే మెరిసిన జాన్వీ, ఈ సినిమాలో చాలా విభిన్న పాత్రతో అలరించనుందని సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

రక్షకురాలిగా రష్మిక మందన్న: మరోవైపు రష్మిక మందన్న కూడా ఈ సినిమాలో ఓ ప్రత్యేకమైన రోల్ చేయబోతోందని సమాచారం. కథానాయకుడికి ఒక గైడ్‌గా, రక్షకురాలిగా వ్యవహరించే పాత్రలో రష్మిక కనిపించనుందట. సెంట్రల్ స్టోరీలైన్‌తో ఈమె పాత్రకు బలమైన కనెక్షన్ ఉండబోతోందని లీక్డ్ వార్తలు చెబుతున్నాయి. ఇక ఇప్పటివరకు చూడని డిఫరెంట్ లుక్స్‌లో ఈ ఇద్దరు భామలు అదరగొట్టబోతున్నారని టాక్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో వేసిన భారీ సెట్స్‌లో వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం అక్కడ అల్లు అర్జున్, దీపికా పదుకొణె కాంబినేషన్ సీన్లను చిత్రీకరిస్తున్నారు. ఇక ఈ భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌కు యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంగ్ సంగీతం అందిస్తున్నారు. బిగ్గెస్ట్ కాస్టింగ్‌తో రూపొందుతున్న ఈ సినిమా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోనే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా మారింది. 'రాకా' అంటే నిండు పౌర్ణమి అనే అర్థం ఉంది. చీకటి నుంచి వెలుగును నింపే యోధుడిగా అల్లు అర్జున్ కనిపించబోతున్నారని, సైన్స్ ఫిక్షన్ కథకి అట్లీ మైథలాజికల్ టచ్ ఇస్తున్నారని నెట్టింట రకరకాల థియరీలు వైరల్ అవుతున్నాయి. ఇక రోజుకో కొత్త వార్త బయటకు వస్తుండటంతో ఈ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందోనని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. జాన్వీ కపూర్, రష్మిక మందన్నల రోల్స్‌పై వస్తున్న కథనాలపై చిత్రబృందం ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. అయితే అట్లీ విజన్, బన్నీ ఊరమాస్ క్రేజ్ తోడు కావడంతో 'రాకా' సినిమా గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.



## 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'గా
# విక్టరీ వెంకటేశ్..



# పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌తో అంచనాలు డబుల్!

వెంకటేష్- అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న సినిమా ఫస్ట్ లుక్ విడుదల

లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డిగా పవర్‌ఫుల్ ఆర్మీ ఆఫీసర్ పాత్రలో వెంకటేష్


40 ఏళ్ల సినీ ప్రస్థానం సందర్భంగా ఫ్యాన్స్‌కు స్వాతంత్ర్య దినోత్సవ కానుక

ఈ చిత్రంలో మరో హీరోగా కల్యాణ్ రామ్..

హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి

2027 సంక్రాంతికి సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు

విక్టరీ వెంకటేశ్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న ఐదవ సినిమాపై నెలకొన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులకు కానుకగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో వెంకటేశ్ పవర్ ఫుల్ ఆర్మీ ఆఫీసర్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. కౌంటర్ టెర్రరిజం, బందీలను విడిపించడంలో నిపుణుడైన సైనికాధికారిగా ఆయన పాత్ర ఉండబోతోందని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది. 1986లో 'కలియుగ పాండవులు' చిత్రంతో అరంగేట్రం చేసిన వెంకటేశ్, సినీ పరిశ్రమలో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో ఈ పోస్టర్‌ను విడుదల చేయడం విశేషం. ఇప్పటికే ఖీ2, ఖీ3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు.. వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబోలో ఇది ఐదో సినిమా కావడంతో ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నందమూరి కల్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తుండటం అదనపు ఆకర్షణ. వీరి సరసన హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోందని, అనుకున్న సమయానికే చిత్రాన్ని పూర్తి చేయాలని చిత్రబృందం భావిస్తోంది. హిట్ కాంబినేషన్, భారీ తారాగణం, పండుగ సీజన్ విడుదల వంటి అంశాలతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.




# అమీర్ నెక్స్ట్ ప్రాజెక్ట్.. ఏం చేస్తున్నట్లు?



పర్సనల్ లైఫ్‌లో బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ రీసెంట్‌గా ఒక పెద్ద స్టెప్ తీసుకున్నాడు. జులై 5న గౌరీ స్ప్రాట్‌ను ప్రైవేట్ వేడుకలో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పెళ్లి హడావుడి పూర్తి కావడంతో, ఇప్పుడు ఫోకస్ మొత్తం ఆయన సినిమాల మీద పడింది. స్క్రీన్ మీద హీరోగా అమీర్ చేయబోయే నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటి అనే క్యూరియాసిటీ ఇటు ఫ్యాన్స్ తో పాటు అటు ఇండస్ట్రీలో కూడా మొదలైంది. ప్రస్తుతం బాలీవుడ్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు లల్కార్. ఈ ప్రాజెక్ట్ కోసం సీనియర్ డైరెక్టర్ అశుతోష్ గోవారికర్‌తో అమీర్ ఖాన్ చేతులు కలుపుతున్నాడని గట్టిగా టాక్ అయితే వస్తోంది. లెజెండరీ క్రికెటర్ లాలా అమర్‌నాథ్ జీవితం ఆధారంగా ఒక పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాను ప్లాన్ చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇంకా ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. డెవలప్‌మెంట్ లో ఉందనే బజ్ మాత్రమే నడుస్తోంది. ఈ కాంబినేషన్ అనగానే జనాలకు వెంటనే గుర్తొచ్చే బ్లాక్ బస్టర్ సినిమా 'లగాన్'. ఆ సినిమా వచ్చి అప్పుడే పాతికేళ్లు పూర్తయింది. ఇన్నేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత అమీర్, అశుతోష్ మళ్లీ కలవడం ఇందులో ఒక ఎట్రాక్షన్. పైగా ఈసారి కూడా వీళ్లు ఎంచుకున్నది క్రికెట్ ప్లస్ పీరియడ్ ఇండియా బ్యాక్‌డ్రాప్ ఉన్న కథే కావడం ఇక్కడ మెయిన్ కనెక్షన్. పీరియడ్ సెటప్, క్రికెట్ అనగానే దీన్ని మరో 'లగాన్' అనుకుంటే పొరపాటే. ఇది కంప్లీట్ గా మరో సెటప్. ఆ సినిమా బ్రిటీష్ కాలం నాటి పన్నుల నేపథ్యంలో దర్శకుడు అల్లిన ఒక ప్యూర్ కల్పిత కథ. కానీ 'లల్కార్' అలా కాదు. ఇది లాలా అమర్‌నాథ్ రియల్ లైఫ్ జర్నీని బేస్ చేసుకుని తీస్తున్న బయోగ్రఫికల్ స్పోర్ట్స్ డ్రామా అని రిపోర్ట్స్ చెబుతున్నాయి. డైరెక్టర్, హీరో కాంబో, ఆ సెటప్ మినహా ఈ రెండు సినిమాలకు పోలిక లేదు. ఈ మూవీతో పాటు అమీర్ ఫ్యూచర్ లైనప్ లో మరో రెండు భారీ ప్రాజెక్టులు కూడా లైన్ లో ఉన్నాయి. 'త్రీ ఇడియట్స్' సీక్వెల్ ప్రస్తుతం డెవలప్‌మెంట్ స్టేజ్‌లో ఉందని గతంలో కన్ఫర్మ్ చేశాడు. అలాగే తన లాంగ్ టైమ్ డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారత్' వర్క్ గురించి కూడా గతంలోనే మాట్లాడాడు. అయితే ఇవి రెండు ఇప్పుడే వెంటనే సెట్స్ పైకి వెళ్లే సినిమాలు కాదు. భవిష్యత్తులో చేయబోయే ప్లాన్స్. పర్సనల్ లైఫ్ లో పెళ్లి చాప్టర్ పూర్తి కావడంతో, ఇక యాక్టింగ్ మీదే అమీర్ పూర్తిగా ఫోకస్ పెట్టనున్నాడు. త్రీ ఇడియట్స్ సీక్వెల్, మహాభారత్ ఫ్యూచర్ ప్లాన్స్ లో ఉన్నా, ఇమ్మీడియట్ లీడ్ ప్రాజెక్ట్‌గా అశుతోష్ గోవారికర్ సినిమానే బలంగా వినిపిస్తోంది. లాలా అమర్‌నాథ్ బయోపిక్ ను గనక అఫీషియల్ గా లాక్ చేస్తే పాతికేళ్ల తర్వాత అమీర్ ఖాన్ మళ్ళీ బ్యాట్ పట్టాల్సిందే.

# స్టన్నింగ్ లుక్.. క్రేజీ ఫోజ్.. టాక్సిక్ బ్యూటీ గ్లామర్ కి ఫ్యాన్స్ ఫిదా!



గ్లామర్ కి సరికొత్త నిర్వచనం చూపిస్తూ.. ఎప్పటికప్పుడు ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందంతో అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న ఈమె లేటెస్ట్ గ్లామర్ బ్యూటీగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అందులో భాగంగానే ఇటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ ఆడియన్స్ ను అలరించే ప్రయత్నం చేస్తోంది కియారా అద్వానీ. గ్లామర్ లుక్ లో కియారా అద్వానీ.. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. స్టన్నింగ్ లుక్ లో క్రేజీ ఫోజులతో కుర్రకారు గుండెల్లో గుణపాలు దించేసింది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఈ అవుట్ ఫిట్ అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా ఫ్యాషన్ ప్రియులకు సరికొత్త అనుభూతిని కలిగించింది. కియారా ధరించిన డ్రెస్ విషయానికి వస్తే.. మాస్కోకి చెందిన సే నో మోర్ లేబోల్ నుండి చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఐవరీ కోఆర్డ్ ఎన్సెంబుల్ డ్రెస్ తో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఆకట్టుకుంటున్న లేటెస్ట్ అవుట్ ఫిట్.. పెప్లమ్ ఫ్రిల్స్ తో నడుమ భాగంలో డిజైన్ చేసిన ఈ టాప్ భుజాల నుండీ కార్సెట్ జారుతున్నట్టు డిజైన్ చేసిన ఈ టాప్ చాలా ట్రెండీగా నిలిచింది. ఇక దీనికి కాంబినేషన్లో బాటమ్ గా అదే ఐవరీ కలర్ తో మ్యాక్సీ స్కర్ట్ డిజైన్ చేశారు. పైగా ఒక సైడ్ కి డీప్ కట్ తో డిజైన్ చేసిన ఈ స్కర్ట్ సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్ గా నిలిచింది. మొత్తానికైతే ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఈమె లుక్ మరింత అందంగా మారింది.





# ది ప్యారడైజ్ తో నాని కెరీర్‌ను రీడిజైన్ చేస్తున్నాడా?

ఒక స్టార్ హీరో కెరీర్‌లో కొన్ని సినిమాలు కేవలం ప్రాజెక్టులుగా మాత్రమే ఉంటాయి. కానీ కొన్ని సినిమాలు మాత్రం అతని ఇమేజ్‌ను తిరిగి నిర్వచించే ప్రయత్నాలుగా నిలుస్తాయి. నాని నటిస్తున్న ది ప్యారడైజ్ ప్రస్తుతం అలాంటి సినిమాగానే ఇండస్ట్రీ వర్గాల్లో డిస్కషన్‌కు వస్తోంది. ఈ సినిమా గురించి బయటకు వస్తున్న సంకేతాలు చూస్తే, నాని తన కెరీర్‌లో ఇప్పటివరకు నిర్మించుకున్న ఫ్యామిలీ హీరో ఇమేజ్‌కు పూర్తిగా భిన్నమైన దిశలో అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. గతంలో దసరాతో నాని రఫ్,



గ్రామీణ నేపథ్యంలోని పాత్రలో కనిపించినా, ది ప్యారడైజ్ మాత్రం ఆ ప్రయోగాన్ని మరింత తీవ్ర స్థాయికి తీసుకెళ్తోందనే అభిప్రాయం వినిపిస్తోంది. భాష నుంచి పాత్ర స్వభావం, హింసాత్మక టోన్, విజువల్ ప్రెజెంటేషన్ వంటి అంశాలు ఈ సినిమాను మెయిన్ కమర్షియల్ సినిమాల కంటే భిన్నంగా నిలబెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కూడా ఇదే సంకేతాలను బలపరుస్తోంది. ఈ నేపథ్యంలో యువ నటి మౌనిక రెడ్డి ఒక ఇంటర్వ్యూలో చెప్పిన ఆడిషన్ ఎక్స్‌పీరియెన్స్ ఇంట్రెస్టింగ్ డిస్కషన్ కు దారితీసింది. ఆడిషన్ టైమ్ లో ఎదురైన సంభాషణల తీవ్రత తనకు కంఫర్ట్ గా అనిపించకపోవడంతో ఆ ప్రాజెక్టును కంటిన్యూ చేయలేకపోయానని వెల్లడించింది. ఈ కామెంట్స్ సినిమా కంటెంట్ గురించి అఫీషియల్ ఇన్ఫర్మేషన్ కాకపోయినా, ఈ సినిమా ఎంత రా మరియు అన్‌ఫిల్టర్డ్ టోన్‌లో ఉండబోతోందనే డిస్కషన్ ను మరింత పెంచాయి. దీంతో ఇండస్ట్రీలో ది ప్యారడైజ్ సినిమాకు ఏ సర్టిఫికెట్ వచ్చే అవకాశాలపై డిస్కషన్ జరుగుతోంది. ఒకప్పుడు ఏ సర్టిఫికెట్ అంటే ఫ్యామిలీ ఆడియన్స్ మార్కెట్ కోల్పోయే ప్రమాదంగా భావించేవారు. అయితే ఓటీటీ యుగంలో పరిస్థితి కొంత మారింది. అడల్ట్ టోన్ ఉన్న కంటెంట్‌కు యూత్ ఆడియన్స్ లో అంగీకారం పెరగడం, డిజిటల్ వ్యూయింగ్ అలవాట్లు మారడం వల్ల మేకర్స్ ఇప్పుడు నిర్దిష్ట ప్రేక్షక వర్గాన్ని టార్గెట్ గా చేసుకుని సినిమాలు రూపొందించే ధోరణి పెరిగింది.



# గ్రేలో గ్లామర్ ఓవర్‌లోడ్..
# సోనం బాజ్వా ఫిట్‌నెస్ లుక్ ట్రెండింగ్!

పంజాబీ బ్యూటీ, సినీ నటి సోనం బాజ్వా తన అద్భుతమైన అందం, పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా తన వర్కవుట్ అండ్ గ్లామరస్ ఫోటోషూట్‌కు సంబంధించిన పిక్స్ పోస్ట్ చేస్తూ అభిమానులను అలరించింది. "ఈ షూట్‌లో నచ్చిన ఫోటోలు చాలా ఉన్నాయి.. కాస్త భరించండి" అంటూ సరదా క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన ఈ పిక్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆమె ఫిట్‌నెస్ డెడికేషన్, సమ్మోహన పరిచే రూపం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

స్పోర్టీ అండ్ గ్లామరస్ లుక్‌లో సోనం: ఈ సరికొత్త ఫోటోషూట్‌లో సోనం బాజ్వా మినిమలిస్ట్ గ్రే కలర్ స్పోర్ట్స్ బ్రా, మ్యాచింగ్ హై-వేస్టెడ్ స్కర్ట్‌తో పాటు చార్కోల్ హూడీ ధరించి కనిపించింది. ఇక మరొక ఫోటోలో లైట్ కలర్ అథ్లెటిక్ షార్ట్స్, రెడ్ బాక్సింగ్ గ్లోవ్స్‌తో 'బీస్ట్ మోడ్' వర్కవుట్ థీమ్‌లో మెరిసిపోయింది. గోడకు ఆనుకుని, సాఫ్ట్ లైటింగ్ వెలుగులో ఆమె ఇచ్చిన స్పోర్టీ పోజులు ఆమెలోని పర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌ను, గ్లామర్‌ను ఎలివేట్ చేస్తున్నాయి.

మోడల్‌గా మొదలై పంజాబీ క్వీన్‌గా గుర్తింపు: ఉత్తరాఖండ్‌లో జన్మించిన సోనం బాజ్వా, 2012 ఫెమినా మిస్ ఇండియా పోటీలలో పాల్గొని మోడల్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. 2013లో 'బెస్ట్ ఆఫ్ లక్' సినిమాతో పంజాబీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. ఇక 'క్యారీ ఆన్ జట్టా 2', 'హోన్సా రఖ్' వంటి వరుస బ్లాక్‌బస్టర్ సినిమాలతో పంజాబీ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా నిలిచింది. పీటీసీ పంజాబీ ఫిల్మ్ అవార్డ్స్‌లో ఉత్తమ నటిగా అవార్డును కూడా గెలుచుకుంది.





APTEL/26/A4813
శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక



## మువ్వన్నెల రంగుల్లో కనువిందు చేస్తున్న నాగార్జునసాగర్ డ్యామ్



నాగార్జునసాగర్ శ్రీ వార్త ప్రతినిధి : నాగార్జున సాగర్ డ్యామ్ మువ్వనెల రంగుల్లో కనువిందు చేస్తోంది. 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్.ఎస్.పి. అధికారులు నాగార్జున సాగర్ ప్రధాన డ్యామ్ 26 గేట్లను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నాగార్జున సాగర్ డ్యామ్ ను చూడడానికి స్థానికులతో పాటు పలువురు బయట ప్రాంతాల నుండి వస్తున్నారు. కనువిందు చేస్తున్న నాగార్జున సాగర్ డ్యామ్ అందాలను చూసి మురిసిపోతున్నారు.

## చిన్ననాటి నుండే తమ పిల్లలకు దేశభక్తిని రంగరించాలి







హైదరాబాద్, ఆగస్టు 15 : (శ్రీ వార్త ప్రత్యేక ): తల్లి దండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుండే దేశభక్తిని రంగరించాలి. అప్పుడే వారిలో దేశ నాయకులు, స్వాతంత్ర్య పోరాటాల స్ఫూర్తి, పెద్దలంటే గౌరవ భావం కలుగుతుంది. హైదరాబాదు కు చెందిన అర్చక రత్న ధరమల్లె గౌతం కుమార్ కుమారుడు చి. మహాదేవ్ కు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, ఆర్మీ లో ఒక సిపాసయిగా వేషాలు వేసి తల్లి దండ్రులు మురిసిపోయారు.

## జాతీయ పతకాలను చేపట్టిన బాల బాలికలు





హైదరాబాద్, ఆగస్టు 15 : (శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి ): జాతీయ జెండా పట్టుకొని , గుజరాత్, చెన్నాయ్, ఉభయ తెలుగు రాష్టాలలో బాల బాలికలు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుంటే ప్రతి భారతీయుడి గుండె ఉప్పొంగుతుంది

కొత్త ఆవిష్కరణలు చేసే శాస్త్ర వేత్తలుగా, పరిశోధకులుగా మారాలి

యువతకు "ఇస్రో" రిటైర్డ్ సీనియర్ సైంటిస్ట్ నరసింహం సందేశం.

(ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)



బెంగళూరు, ఆగస్టు 15 : (శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి ): నేడు దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుంటే ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతొందని ఈ స్వేచ్ఛా వాయువులను మనకు అందించడానికి తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు నా మొదటి వందనం అని " ఇస్రో" రిటైర్డ్ సీనియర్ సైంటిస్ట్ ఉక్కళం నరసింహం అన్నారు. బెంగుళూరులోని "ఇస్రో కాలనీలో" ఆయన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు స్వాతంత్ర్య సమర యోధుల పోరాటం దేశానికి స్వేచ్ఛను ఇస్తే మరోవైపు మన దేశ శాస్త్రవేత్తల నిరంతర కృషి భారతదేశాన్ని ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టింది. ముఖ్యంగా, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన విజయాలు మన స్వదేశీ పరిజ్ఞానానికి, పట్టుదలకు నిదర్శనమని, అమెరికా, రష్యా వంటి పెద్ద దేశాలు సైతం ఆశ్చర్యపోయేలా అత్యంత తక్కువ ఖర్చుతో, అత్యున్నత సాంకేతికతతో మనం అంతరిక్షంలో జండా పతామని ఆయన వెల్లడించారు. సైకిలపై రాకెట్ భాగాలను, ఎడ్లబండిపై ఉపగ్రహాలను మోసుకెళ్లిన రోజులనుండి చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన మొదటి దేశంగా చంద్రయాన్ - 3 తో చరిత్ర సృష్టించే స్థాయికి మనం ఎదిగాం . సూర్యుడిని అధ్యయనం చేయడానికి ' ఆదిత్య ఎల్ 1 ను పంపాం. అంతేకాదు మన స్వంత వ్యామో గాములను పంపే ' గగన్ యాన్ ' ప్రయోగాలతో 'ఇస్రో ' సరికొత్త చరిత్రను లిఖిస్తోందన్నారు.



స్వాతంత్ర్యం అంటే కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, సాంకేతికతో, ఆర్థిక రంగంలో, విజ్ఞానంలో స్వయంసంవృద్ధి సాధించడమే నిజమైన స్వాతంత్ర్యం అని ఇస్రో శాస్త్రవేత్తల ప్రయాణం మనకు ఒకే ఒక విషయాన్ని నేర్పుతుంది. "నమ్మకం పట్టుదల ఉంటే ఎలాంటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయవచ్చు అని స్పష్టం చేశారు. ఆయన యువత నుద్దేశించి మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్తు నేటి యువత చేతుల్లో ఉందని చెబుతూ మీరంతా ఉద్యోగాలు సంపాదించడమే కాకుండా, కొత్త ఆవిష్కరణలు చేసే శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా మారాలని కోరారు. విజ్ఞన శాస్త్రాన్ని దేశ ప్రగతికి, సమాజ శ్రేయస్సుకు సాధనంగా వాడుకోవాలని నవ భారత నిర్మాణంలో మనమంతా భాగస్వాములవుదామని నరసింహన్ పిలుపునిచ్చారు.

# భారత రక్షణ రంగంలో కొత్త శకం..

# రిలయన్స్-రోల్స్ రాయిస్ చారిత్రక ఒప్పందం!

ఏఎంసీఏ యుద్ధ విమానం కోసం భారత్‌లో ఇంజిన్ల తయారీ

చేతులు కలిపిన రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటన్ సంస్థ రోల్స్ రాయిస్

భారత్‌కు 100 శాతం టెక్నాలజీ బదిలీ, పూర్తి ఐపీ హక్కులు

యుద్ధ విమానాల ఇంజిన్ల కోసం విదేశాలపై ఆధారపడటానికి తెర

ఆత్మనిర్భర్ భారత్ దిశగా వ్యూహాత్మక ముందడుగు



ఢిల్లీ: భారత రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో కీలక ముందడుగు పడింది. దేశీయంగా నిర్మిస్తున్న ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ 'ఏఎంసీఏ' (అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) కోసం అవసరమైన శక్తివంతమైన ఇంజిన్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి, తయారు చేయడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటన్‌కు చెందిన ప్రముఖ ఏరోస్పేస్ దిగ్గజం రోల్స్-రాయిస్ ఒక మెగా ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంతో యుద్ధ విమాన ఇంజిన్ల కోసం విదేశాలపై ఆధారపడటానికి తెరపడనుంది. ఈ చారిత్రాత్మక ఒప్పందం ప్రకారం, రోల్స్-రాయిస్ తన నెక్స్ట్ జనరేషన్ ఫైటర్ జెట్ ఇంజిన్ టెక్నాలజీని (110 కిలోన్యూటన్ల సామర్థ్యం) భారత్‌కు పూర్తిగా బదిలీ చేయనుంది. దీనిపై పూర్తి మేధోసంపత్తి హక్కులు (ఐపీఆర్) కూడా భారత్‌కే దక్కనున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా రిలయన్స్ ఏరోస్పేస్ విభాగం, దేశీయంగా ఈ ఇంజిన్ల తయారీ, అసెంబ్లీ, టెస్టింగ్, భవిష్యత్తు నిర్వహణ (ఎంఆర్‌వో) బాధ్యతలను చూసుకుంటుంది. డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తున్న ఏఎంసీఏ మార్క్-2 యుద్ధ విమానాలకు ఈ ఇంజిన్లను అమర్చనున్నారు. ప్రస్తుతం తేజస్ ఎంకే-1ఏ, ఎంకే-2 వంటి యుద్ధ విమానాలు అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ (జీఈ) ఇంజిన్లపై ఆధారపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో, తాజా ఒప్పందంతో భారత్ ఈ రంగంలో స్వయంసమృద్ధి సాధించనుంది. అమెరికా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి కొద్ది దేశాల సరసన ఫైటర్ జెట్ ఇంజిన్లను సొంతంగా తయారుచేసే సామర్థ్యం ఉన్న దేశంగా భారత్ అవతరించనుంది. పూర్తి ఐపీ హక్కులు ఉండటంతో భవిష్యత్తులో మిత్రదేశాలకు ఈ ఇంజిన్లను ఎగుమతి చేసే అవకాశం కూడా ఉంటుంది. రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' విధానానికి ఈ ఒప్పందం మరింత ఊతాన్నిచ్చింది. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా దేశంలో ఏరోస్పేస్ సరఫరా వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, వేలాది మంది ఇంజనీర్లకు, సాంకేతిక నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పరిణామం భారత వైమానిక దళ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, అంతర్జాతీయంగా దేశ వ్యూహాత్మక బలాన్ని కొత్త శిఖరాలకు చేర్చనుంది.

# 108 ముక్కలుగా చేసి నదిలో కలిపేస్తారు..

# ఈ తెగ అంత్యక్రియల వెనుక అసలు కథ ఇదే!

మోన్‌పాల సంప్రదాయంలో నీటి అంత్యక్రియల ఆచారం

తవాంగ్ ప్రాంతంలో ఈ ఆచారం ఉన్నట్లు ఆధారాలు

మృతదేహాన్ని 108 భాగాలు చేసి నదిలో కలిపే ఆచారం

108 సంఖ్యకు బౌద్ధంలో ప్రత్యేక ప్రాధాన్యం

కాలాలనుగుణంగా వచ్చిన మార్పులతో మారిన సంప్రదాయం



ఢిల్లీ: అరుణాచల్‌ప్రదేశ్‌లోని మోన్‌పా తెగకు చెందిన కొన్ని ప్రాంతాల్లో అంత్యక్రియల సంప్రదాయం ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. ముఖ్యంగా తవాంగ్ ప్రాంతంలో గతంలో అమల్లో ఉన్న ఓ ప్రత్యేక జల అంత్యక్రియల పద్ధతి గురించి పురాణాల్లో ప్రస్తావన ఉంది. ఇందులో మృతదేహాన్ని 108 ముక్కలుగా చేసి నదిలో కలిపేవారని చెబుతారు. అయితే కాలానుగుణంగా ఆచారాల్లో వచ్చిన మార్పుల వల్ల దీన్ని మోన్‌పా తెగ ఇప్పుడు పూర్తిగా పాటించడం లేదు. మోన్‌పాలపై టిబెటన్ బౌద్ధ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. బౌద్ధ విశ్వాసాల ప్రకారం మరణం తర్వాత ప్రాణం 'బార్డో' అనే మధ్యస్థ స్థితిలోకి ప్రవేశిస్తుందని నమ్ముతారు. ఇది 49 రోజుల వరకు కొనసాగుతుందని విశ్వాసం. ఈ సమయంలో మృతుల కోసం ప్రార్థనలు, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంత్యక్రియల విధానాన్ని నిర్ణయించడంలో లామాలు, మతపెద్దలు కీలక పాత్ర పోషిస్తారు. బౌద్ధ సంప్రదాయాల్లో 108 సంఖ్యకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రార్థనా మందిరాల్లో ఈ సంఖ్య కనిపిస్తుంది. మోన్‌పాల సంప్రదాయాల్లోనూ దీనికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్నట్లు చెబుతారు. శరీరం శాశ్వతం కాదనే బౌద్ధ భావన కూడా ఈ అంత్యక్రియల పద్ధతికి ఒక కారణంగా భావిస్తారు. సంప్రదాయ వివరాల ప్రకారం మృతదేహాన్ని నది వద్దకు తీసుకెళ్లి 108 ముక్కలుగా చేసేవారు. ఈ ప్రక్రియను 'థంపా'గా పిలిచే వ్యక్తి నిర్వహించేవారని చెబుతారు. అనంతరం మృతదేహ భాగాలను ఒక్కొక్కటిగా నదిలో వదిలేవారు. ప్రకృతిలో కలిసిపోయేలా శరీరాన్ని అప్పగించడమే ఈ పద్ధతి వెనుక ఉన్న భావనగా సంప్రదాయ కథనాలు చెబుతున్నాయి. అయితే మోన్‌పాల అంత్యక్రియలు ఇంతటితో పరిమితం కాలేదు. వివిధ ప్రాంతాల్లో దహనం, ఖననం, నీటిలో కలపడం, పక్షులకు వదిలేయడం వంటి పద్ధతులు కూడా ఉన్నట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. పర్వత ప్రాంతాల్లో కట్టెల లభ్యత, భౌగోళిక పరిస్థితులు కూడా అంత్యక్రియల విధానాలపై ప్రభావం చూపినట్లు పరిశోధకులు భావిస్తున్నారు. కాలంతోపాటు ఈ సంప్రదాయాల్లోనూ మార్పులు వచ్చాయి.

## నాగాయలంక గ్రామంలో విక్కుర్తి యువసేన ఆధ్వర్యంలో-జాతీయజెండాలు,పంపిణీకార్యక్రమం



నాగాయలంక ఆగస్టు 15 శ్రీవార్త : నాగాయలంక గ్రామంలో అవినిగడ్డ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వి కుర్తి.శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో నాగాయలంక మెయిన్ సెంటర్లో జాతీయ జెండా పంపిణీ కార్యక్రమాన్ని నాగాయలంకగ్రామవాస్తవ్యులు తెలుగుదేశంపార్టీసీనియర్ నాయకులుతలశిల.రామకృష్ణ చౌదరి గ్రామపంచాయతీ సీనియర్ వార్డ్ మెంబర్ తలశిల. శివాజీ,ప్ రేమాల. బాబురావు,మెండు. పున్నయ్యదాస్,ఎంఆర్పిఎస్,నాయకులు,పోతురాజు,తుఫాన్ ఏసుబాబు,చెన్ను. శ్రీనివాసరావు,రామకృష్ణ,వాసుబాబు స్థానికకూటమి,నాయకుల ఆధ్వర్యంలో ఇంటి ఇంటి పైన,వ్యాపారసముదాయాలవద్దజాతీయజెండా,ఉండాలని,నినాదంతో,జెండా,వందనం సందర్భంగా ముందుగా మెయిన్,సెంటర్లో ,జెండావందనం చేసి, తదుపరి జాతీయ జెండాలను పంపిణీ కార్యక్రమం చేసి ఉన్నారు. జెండాపంపిణీకార్యక్రమంలో వికలాంగులు సైతం పాల్గొని జెండా వందనం చేయడం విశేషం అనంతరం జెండావందన,కార్యక్రమానికి విచ్చేసినఅవనిగడ్డ నియోజకవర్గ కూటమి నాయకులు, ఎమ్మెల్యే,మండలి. బుద్ధప్రసాద్,నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ నాయకులు, విక్కుర్తి. శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీఅవనిగడ్డనియోజకవర్గపరిశీలకులు,కనపర్తి.శ్రీనివాసరావు విక్కుర్తి రాంబాబు, విక్కుర్తి రామకృష్ణ కూటమి నాయకులు వెంటప్రచారంగా, కృష్ణానది పుష్కర్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన 112 అడుగుల అతి భారీ జెండావందన,కార్యక్రమానికి క్రిష్ణాపుష్కరఘాట్,వద్దకువెళ్లికార్యక్రమాన్ని,జయప్రదంచేసినారు.



## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

### ఇంటర్న్లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ కింద పనిచేస్తున్న ఇంటర్న్లతో నిర్మలా సీతారామన్ సమావేశం

ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలని నిర్మల సూచన

మనం చేసే తప్పు ఇతరులకు నష్టం కలిగించవచ్చన్న నిర్మల



ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. "మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు" అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. "మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి" అని ఆమె సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన ఇంటర్న్లు పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు సంపాదిస్తున్నారని నిర్మలా సీతారామన్ అభినందించారు. పీఎంఐఎస్ పథకం ద్వారా యువతకు భారత్‌లోని టాప్ 500 కంపెనీల్లో 12 నెలల హ్యాండ్స్-ఆన్ అనుభవం లభిస్తోందని, విద్యా-పరిశ్రమ మధ్య గ్యాప్‌ను తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపారు.

# చైల్డ్హుడ్ జాబ్ మేళాకు అనూహ్య స్పందన



అవనిగడ్డ ఆగస్టు 15 శ్రీ వార్త: చైల్డ్హుడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది ఆగస్టు 15 శనివారం 80వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్జీవోస్ హోమ్ లో నిర్వహించిన చైల్డ్హుడ్ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన జాబ్ మేళాకు దివిసీమ నుండి 90 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 70 మంది హాజరుకాగా 33 మందిని ఎంపిక చేసి కాల్ లెటర్ అందిన వెంటనే ఉద్యోగాలలో జాయిన్ అయ్యేశీదుకు సిద్ధంగా ఉండాలని చైల్డ్ హుడ్ చిన్న తరహా పరిశ్రమల ఎండి మత్తి అనురాధ ఇంటర్వ్యూలు నిర్వహించి తెలియజేశారు. ఇంటర్వ్యూల నిర్వహణ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ మత్తి శ్రీనివాసరావు మరియు చైల్డ్హుడ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిభా పురస్కారం అందుకున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ టి.రమా నాగమణి



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలు, నాణ్యమైన పౌష్టికాహారం, ఇతర సేవలు అందించేందుకు విశేష కృషి చేసిన ఐసీడీఎస్ ఘంటసాల సెక్టార్ సూపర్ వైజర్ టి.రమా నాగమణి ప్రతిభా పురస్కారం అందుకున్నారు. మచిలీపట్నంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐసీడీఎస్ ప్రాజెక్టులో ఉత్తమ సేవలను చేసే వారిని గుర్తించి అందించే ప్రతిభా పురస్కారాల్లో భాగంగా ఐసీడీఎస్ మొవ్వ ప్రాజెక్టు నుంచి ఘంటసాల సెక్టార్ సూపర్ వైజర్ టి.రమా నాగమణికి మంత్రి కొల్లు రవీంద్ర, ఇంచార్జి కలెక్టర్ నవీన్, ప్రాజెక్టు పీడీ ఐ.విమల చేతుల మీదగా ప్రతిభా పురస్కారం అందించారు. మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ప్రసన్న విశ్వనాథ. ప్రాజెక్టు పరిధిలోని సూపర్ వైజర్లు, ఘంటసాల మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు రమా నాగమణిని అభినందించారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : ఘంటసాల తహసీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించిన తహసీల్దార్ విజయ ప్రసాద్ జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆర్ఐ కె.శ్రీనివాస్, మండల సర్వేయర్ దాసరి సుధీర్, ఏఎస్ఓ అఖిల, వీఆర్వోలు, వీఆర్ఎలు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి ఎంపీపీ వేమూరి రజనీ కుమారి

-ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎంపీపీ వేమూరి రజనీ కుమారి అన్నారు. ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ డి.సుబ్బారావు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు ఎంపీపీ, అధికారులు, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించగా జాతీయ జెండాను ఎంపీపీ వేమూరి రజనీ కుమారి ఎగుర వేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వాతంత్ర్యం గురించి నేటి పిల్లలకు వివరించాలని తద్వారా వారిలో దేశభక్తిని పెంపొందించాలని కోరారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపిడివో డి.సుబ్బారావు, మండల పరిషత్ ఏవో జె.లలితా ప్రసాద్, డిప్యూటీ ఎంపిడివో కె.వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు వేమూరి ప్రవీణ్, ఎంఈవో 2 ఎండీ మోమిన్, సీనియర్ అసిస్టెంట్ వాకా శ్రీనివాసరావు, సిబ్బంది మోహన్ చంద్, నంద కిషోర్, తేజస్వీ, వెంకటలక్ష్మి, సాయిలక్ష్మి, రమేష్, వీరబాబు, వీబీజీ రామ్జీ, వెలుగు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# లంకపల్లి లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ : మండల పరిధిలోని లంకపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 80 వ స్వాతంత్ర వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకొని హిందీ మాస్టర్ మహమ్మద్ రెహ్మాన్ దాతృత్వాన్ని చాటుకున్నారు స్కూల్ పిల్లలకు 2024-25 సంవత్సరానికి మొదటి ద్వితీయ తృతీయ ప్రైజ్లుగా వరుసగా నగదు బహుమతులు బహుకరణ. వారి మాతృమూర్తి నన్నెబేగం జ్ఞాపకార్థం రూ 11,000/- వేలు అందించి వారి పై చదువులకు చదువుకు తోడ్పాటును అందించారు ఎస్ఎంసి చైర్మన్ కనుమూరి సుబ్రహ్మణ్యం, విద్య కుటుంబం వారిని వారి కుటుంబాన్ని అభినందించడం జరిగింది .

# మువ్వన్నెల జెండా మన దేశభక్తికి, ఐక్యతకు ప్రతీక



ఘంటసాల శ్రీవార్త న్యూస్ : భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలోని తన నివాసంపై టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) శనివారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

## జిల్లా ఉద్యానశాఖ అధికారిణి

# జే .జ్యోతికి ఉత్తమ అవార్డు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: భారత స్వాతంత్ర 80వ దినోత్సవ నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం లో జరిగిన వేడుకల్లో క్షేత్ర స్థాయిలో అన్ని గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి అలుపులేని రీతిలోకృషి చేయడంతో పాటు జిల్లాలో ఆ శాఖ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రతిభ కనబర్చిన జే జ్యోతికి ఉత్తమ అవార్డు దక్కింది. ఈ ఉత్తమ అవార్డులను, రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ చేతుల మీదగా శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లారెవిన్యూ అధికారి శివారెడ్డి, ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు ఇతర ఉన్నతాధికారులుపాల్గన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి కి ఉత్తమ అవార్డు

మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : భారత స్వాతంత్ర 80వ దినోత్సవ నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం లో జరిగిన వేడుకల్లో క్షేత్ర స్థాయిలో అన్ని గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి అలుపులేని రీతిలోకృషి చేయడంతో పాటు జిల్లాలో ఆ శాఖ ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడంలో విశేష ప్రతిభ కనబర్చిన జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి కు ఉత్తమ అవార్డు దక్కింది. దీనితోపాటు శకటాల ప్రదర్శనలో మొదటి స్థానంలో జిల్లా పంచాయతీ విభాగం నిలిచింది. ఈ ఉత్తమ అవార్డుల ను, రాష్ట్ర గనుల ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నవీన్ చేతుల మీదగా శనివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ధనలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అవార్డులు ఉద్యోగ బాధ్యతలను ఎంతగానో గుర్తు చేస్తాయన్నారు. క్షేత్ర స్థాయిలో తన శాఖ ఉద్యోగులు సిబ్బంది అందించిన ప్రోత్సాహంతో తనకు ఈఅవార్డుదక్కినట్లు భావిస్తున్నానన్నారు. అరుణ కు అవార్డు దక్కడం పట్ల జిల్లా వ్యాప్తంగాగల పంచాయతీ రాజ్ శాఖఉద్యోగులు సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఆమెమరిన్ని అవార్డులు అందుకోవాలనిఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లారెవిన్యూ అధికారి శివారెడ్డి, ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు ఇతర ఉన్నతాధికారులుపాల్గన్నారు.

# ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ ఎం ఎస్ బేగ్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం ఎస్ బేగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా బ్రిటిష్ వారితో పోరాడి ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛ అన్నారు. దేశ సంక్షేమం, శాంతి, సామరస్యం కోసం అందరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ "దేశం నాకేమిచ్చింది.అని కాకుండా దేశానికి నేనేమిచ్చాను" అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ముఖ్య కార్యదర్శి, అధికారులు, సిబ్బంది, జనసేన నాయకులు జొన్నల ప్రసాద్, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం జనసేన కార్యాలయంలో

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బండి రామకృష్ణ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అమరులైన వీరులను స్మరించుకున్నారు. "దేశం నాకేమిచ్చింది" అని కాకుండా "దేశానికి నేనేమిచ్చాను" అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని, అప్పుడే భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజు,కొట్టే వెంకట్రావు, వంపుగడవల చౌదరి, మహమ్మద్ సమీర్, గెడ్డాడ ప్రకాష్, ఈవన మణిబాబు, పలనియప్ప రెడ్డి కోటి, బొద్దుల పవన్, తోట భాస్కర్, ఏరువా హేమశ్రీ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం




మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ గారు మచిలీపట్నం మండలం జి.కానూరు, పెద్దకానూరు, వన్నారుకానూరు గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వన్నారు కానూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆయన జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుండి భారత్‌కు విముక్తి లభించిందని, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల త్యాగాలను స్మరించుకునే రోజు ఇదని అన్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరం 10వ తరగతిలో 550 మార్కులు సాధించిన గణపబత్తుల తిరు



వెంకట లక్ష్మికి రూ.10,000, రెండవ ర్యాంకు విద్యార్థికి రూ.2,000, మూడవ ర్యాంకు సాధించిన ఇద్దరికి రూ.1,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, పీ ఏ సీ ఎస్ అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్, గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మువ్వన్నెల జెండాకు సెల్యూట్ చేసిన ఉయ్యూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి: స్వర్ణలత



ఉయ్యూరు శ్రీ వార్త న్యూస్: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఉయ్యూరు డివిజనల్ డెవలప్మెంట్ కేంద్ర కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ వేడుకలలో భాగంగా డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి టి. స్వర్ణలత ముఖ్య అతిథిగా హాజరై, డి డి ఓ ప్రాంగణంలో రెపరెపలాడుతున్న మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమెజెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాలాపన మధ్య మువ్వన్నెల జెండాకు అత్యంత హుందాగా, సెల్యూట్ (గౌరవ వందనం) చేస్తూ తన అపారమైన దేశభక్తిని చాటుకున్నారు. ఒక ఉన్నత స్థాయి అధికారి హోదాలో ఆమె చూపిన ఆ రాజసం, నిబద్ధత వేడుకల ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,లక్షలాది మంది మహనీయుల సమర యోధుల పోరాట బలం, అమరవీరుల రక్తతర్పణం వల్లనే నేడు మనకు ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సిద్ధించాయని గుర్తుచేశారు. ఆ వీరుల త్యాగఫలాన్ని స్మరిస్తూ.. క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత జవాబుదారీతనంతో సేవలు అందించడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. జెండా వందనం ముగిసిన అనంతరం తోటి అధికారులు, సిబ్బంది అందరితో కలిసి ఆమె గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో వివిధ శాఖల గ్రామ మండల స్థాయి అదికారులు, రెవెన్యూ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా 'ఉత్తమ ఎన్జీవో' పురస్కారం అందుకున్న మైత్రి ఫౌండేషన్



ఈ అవార్డు తమ సంస్థకు లభించిన గొప్ప గౌరవమే కాకుండా సమాజ సేవలో మరింత బాధ్యతను పెంచింది......మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు కేసాని వేణు కుమార్

మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : సమాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తూ గత నాలుగు సంవత్సరాలుగా నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తున్న మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఎన్జీవగా ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందజేసింది. ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాలు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇంచార్జి కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వీ . విద్యాసాగర్ నాయుడు మరియు ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా మైత్రి ఫౌండేషన్ ప్రతినిధులు స్వీకరించారు. ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు కేసాని వేణు కుమార్, కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి అనిల్, బృంద సభ్యుడు సుధీంద్ర కుమార్ అవార్డును అందుకున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో 900కు పైగా సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన మైత్రి ఫౌండేషన్ అనాథలు, నిరుపేదలు, విద్యార్థులు, రోగులు, రక్తదాన శిబిరాలు, వైద్య సహాయం, ఆహార పంపిణీ, విద్యా ప్రోత్సాహం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు కేసాని వేణు కుమార్ మాట్లాడుతూ, ఈ అవార్డు తమ సంస్థకు లభించిన గొప్ప గౌరవమే కాకుండా సమాజ సేవలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ గుర్తింపును సంస్థ దాతలు, సభ్యులు, వాలంటీర్లు, మీడియా ప్రతినిధులు మరియు తమ సేవలను విశ్వసించి సహకరించిన ప్రజలందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజ అభ్యున్నతి కోసం మరిన్ని వినూత్న సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన

# అథ్లెట్ గోవింద్ రాజు సాహస యాత్ర

ఇండిపెండెన్స్ డే సందర్భంగా అల్ట్రా రన్ - సైక్లింగ్

160 కిలో మీటర్ల మేర సాగిన రన్ & సైక్లింగ్

మచిలీపట్నం నుండి విజయవాడకు 80 కి.మీల రన్

విజయవాడ నుండి మచిలీపట్నంకు 80 కి.మీల సైక్లింగ్

మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న గోవింద్ రాజు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ : ప్రముఖ అథ్లెట్, జాతీయ మోడర్న్ పెంటథ్లాన్ జాతీయ క్రీడాకారుడు గోవింద్ రాజు కొక్కిరిపాటి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ను సొంతం చేసుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోవింద్ రాజు 160 కిలో మీటర్ల అల్ట్రాన్ ఫ్రీడమ్ ట్రిబ్యూట్ (రన్ & సైక్లింగ్) చేపట్టారు. ఈ రన్ & సైక్లింగ్ ను రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం రాత్రి జెండా ఊపి ప్రారంభించారు. మచిలీపట్నం నుండి విజయవాడ, తిరిగి విజయవాడ నుండి మచిలీపట్నం వరకు ఈ సాహస యాత్ర సాగింది. 14గంటల 50 ని.ల వ్యవధిలో రన్ & సైక్లింగ్ పూర్తి చేసిన గోవింద్ రాజు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ను శనివారం జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్ ఛార్జ్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే జిల్లా అధికార యంత్రాంగం తరపున ప్రశంసా పత్రాన్ని మంత్రి అందజేశారు. గోవింద్ రాజుకు ఇతోధికంగా ప్రోత్సహించిన జిల్లా స్పోర్ట్స్ అధికారిణి ఝాన్సీని కూడా మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ నవీన్ ప్రత్యేకంగా



అభినందించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండటంతోపాటు ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ప్రజలకు సందేశాన్ని ఇస్తూ గోవింద్ రాజు చేపట్టిన ఈ సాహస యాత్రను పలువురు అభినందించారు. మంత్రి రవీంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ గోవింద్ రాజుతో కలిసి కొంత మేర రన్ చేయడం విశేషం. అలాగే రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు డా. హసీమ్ బేగ్ తోపాటు స్పోర్ట్స్ అథారిటీ నుండి కోచ్ లు, క్రీడాకారులు గోవింద్ రాజుకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. గోవింద్ రాజును ప్రోత్సహిస్తూ వారు కూడా రన్ & సైక్లింగ్ చేయడం విశేషం.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001